నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
10 | మహబూబ్‌నగర్, గురువారం 13 మార్చి 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

బుధవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, వాణీదేవి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లో పార్టీ సీనియర్ నాయకుడు బాసు హనుమంతునాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు.

రైతన్న వరిగోస!



వెల్దండ మండలం బర్కత్‌పల్లిలో ఎండిన వేరుశనగ

కాల్వ పారకపాయే.. పంటలు ఎండిపాయే..

- రెండు నెలలుగా ఎంజీకేఎల్ఐ డీ-82 కాల్వ నీళ్లు బంద్
- వరి పంటలు వాడిపోయి.. పశువులకు మేతగా మారి..
- నాగర్‌కర్నూల్ జిల్లాలో అన్నదాతల ఆందోళన

వెల్దండ, మార్చి 12 : బీఆర్ఎస్ సర్కారు మాదిరిగా యాసం గిలో ప్రభుత్వం కేఎల్ఐ ద్వారా సాగునీరు సర ఫరా చేస్తుందని పంటలు వేసిన రైతులను నిరాశే మిగిలింది. దాదాపు రెండు నెలలుగా కాల్వల్లో నీరు రాక పోవ డంతో వెల్దండ మండలంలో రైతులు వేసిన పంటలు ఎండు ముఖం పట్టాయి. దీంతో చేతికి వచ్చిన పంటలు ఆగమవుతున్నాయని రైతన్నలు ఆందో ళన చెందుతున్నారు. నాగర్‌క ర్నూల్ జిల్లా వెల్దండ మండలం బండో న్‌పల్లి, బర్కత్‌పల్లి, చొక్కన్న పల్లి గ్రామాల్లో కొంత మంది రైతులు సాగు నీరు వస్తాయి కదా అని నమ్మి పంటలు వేసి మోస పో యారు. బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన కేశమళ్ల నర్సింహ అనే రైతు కాల్వ కింద పొలంలో పది ఎక రాల్లో వేరు శగ పంట వేశాడు. మొదట్లో కేఎల్ఐ ద్వారా బాగానే నీరు వస్తున్నా యని మురిసి పోయాడు. ఆ ఆనందం కొన్ని రోజులు మాత్రమే ఉన్నది. కాల్వ నీరు బంద్ కావ డంతో షాక్‌కు గురయ్యాడు. ఇప్పటికి 45 రోజులు గడిచినా కాల్వ నీరు వదలక పోవ డంతోఇప్పటికీ 3ఎక రాల వేరుశనగ పంట ఎండుముఖం పట్టడంతో పశువులకు మేతగా ఉపయో గిస్తున్నాడు. చొక్కన్నపల్లిలో శ్రీనివా స్‌రెడ్డి నాలుగు ఎకాకరాల్లో వేసిన వరి పంట పశువులకు మే తగా మారగా, బండో న్‌పల్లిలో శంకరయ్యకు చెందిన రెండెక రాల వరి సాగునీరు లేక నెర్రెలు బార డంతో పశువుల మేతకు వదిలేశారు. పదేండ్లలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ లేదని, నీళ్లు వస్తా యని నమ్మి పంటలు వేసి అప్పుల పాల య్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటను పశువులకు వదిలేశా..

సాగునీరు వస్తుందని నమ్మి రెండు ఎకరాల్లో వరి పంట వేశాను. నీళ్లు లేక పోవడంతో వరిపంట నెర్రెలు బారింది. చేసేది లేక పంటను పశువులకు మేతకు వదిలేశా. గత పదేండ్లలో ఇలాంటి దుస్థితి ఎన్నడూ చూడలేదు. నీళ్లు వస్తాయని నమ్మి పంటలు వేసి అప్పుల పాలయ్యా. పంటలు పండుతాయని ఎంతో ఆశగా పెట్టుబడి పెట్టి పంటలు వేస్తే తీరా ఎండిపోయాయి. ఏం చేయాలో తోచడం లేదు. ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు. ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

- శంకరయ్య, రైతు, బండోన్‌పల్లి, వెల్దండ మండలం

నిజాలాపూర్ సమీపంలో ఎండిన వరి పొలంలో దిగాలు చెందుతున్న రైతు వెంకటేశ్

ఆశలు.. ఆవిరే..

- ఎంజీకేఎల్ఐ సాగునీటి కోసం మూసాపేట రైతుల నిరీక్షణ
- ఒట్టిపోయిన నిజాలాపూర్ పెద్దవాగు.. ఎండుతున్న పంటలు
- పైర్లు కాపాడుకునేందుకు పడరాని పాట్లు

మూసా పేట, మార్చి 12 : కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఘణపూర్ బాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా వచ్చే సాగునీటి కోసం రై తులు ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు కాల్వల ద్వారా మూసా పేట మండలంలోని పెద్దవాగులో వదలడం తోపాటు, చెరు వులు కుంటలు నింపేవారు. అదేవిధంగా ఈ ప్రభుత్వం కూడా సాగునీటికి తీసుకొస్తుం డని ఆశించిన అన్నదా తలకు నిరా శేమిగులుతున్నది. మూసా పేట మండలంలోని నిజా లాపుల్ గ్రామంలో వాగు పరిసరాల తోపాటు చెరువులు, కుంటల కింద దాదాపుగా 300 ఎక రాల వరకు వరి పంటను సాగుచేశారు. ఇప్పటికే వాగులో నీరు ఎండు ముఖం పట్టాయి. సాగునీటి కోసం చిన్న మడువకు కూడా రైతులు నానా తంటాలు పడుతున్నారు. రోజురో జుకు పంటలు ఎండుమొఖం పడుతుండడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. కేఎల్ఐ ద్వారా నీరు రాక పోతే పూర్తిగా గ్రామంలో 90 శాతంకు పైగా పంటలు ఎండిపోయే అవ కాశం ఉంది. ప్రభుత్వం స్పందించి పెద్దవాగు ద్వారా కేఎల్ఐ నీళ్లు విడుదల చేయాలని స్థానిక రైతులు కోరు తున్నారు. అప్పుడే గండం నుంచి బయటపడుతామని అంటున్నారు.

నిజాలాపూర్ వద్ద పెద్దవాగుపై ఉన్న చెక్‌డ్యాం అడుగంటిన దృశ్యం

నీళ్లు వస్తాయని పంటలు వేశాం

వరి పంట సాగుచేయక ముందు కేఎల్ఐ నీళ్లు యథా విధిగా వస్తాయి సాగుచేయమని స్థానిక నాయకులు చెప్పారు. అందుకే వరి పంటను సాగుచేశాం. కానీ ఇప్పు డు నీళ్లు రాకపోవడంతో పంట ఎండుతున్నది. కేఎల్ఐ నీళ్లు రాకపోతే నాతో పాటు చాలా మంది రైతులు నష్టపోవాల్సి వస్తున్నది. ఒక్క కుర్వోని కుంట కిందే 130 ఎకరాలు ఎండిపోతాయి. రెండు, మూడ్రోజుల్లో నీళ్లు రాకపోతే పంటలు ఖతమే.. ఎలాగైనా కేఎల్ఐ నీళ్లు అందించండి.. లేదంటే మా బతుకులు ఆగమవుతాయి.

- మోతుగారి వెంకటేశ్, రైతు, నిజాలాపూర్, మూసాపేట మండలం

పట్టించుకోవడం లేదు..

గత ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా మంచి చేసింది. వాగులో చెక్‌డ్యాంలు కట్టి సంవత్సరం పొడవునా పెద్దవాగులో నీరు పారించేవారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం సాగునీటి వనరులను అస్సలు పట్టించుకోవడం లేదు. దీంతో పెద్దవాగు పూర్తిగా ఎండిపోయింది. వ్యవసాయ బోరు బావుల్లో భూగర్భ జలం అడుగంటి వరి పంటకు నీళ్లు పారడం లేదు. కేఎల్ఐ ద్వారా నీరు వస్తేనే పంటలు పండుతాయి. లేదంటే ఎండిపోతాయి. స్థానిక నాయకులైనా పట్టించుకొని రైతులను ఆదుకోవాలి.

- శ్రీనివాసులు, రైతు, నిజాలాపూర్, మూసాపేట మండలం

పంట ఎండితే మండుతోంది..

నాకున్న ఏడెక రాల తోపాటు మరో ఐదెక రాల్లో వరి సాగుచేశాను. మొత్తం రూ.2.50 లక్షలకుపైగా పెట్టుబడి పెట్టాను. చెరు వుకు కేఎల్ఐ నీరు వస్తుందని ఆశించి పంటలు వేశాం. కానీ నీళ్లు రాక పోవడంతో ఎంతో కష్టపడి సాగుచేసిన పైర్లు కండ్ల ముందే ఎండిపో తుంటే గుండె పగులుతోంది. దిక్కుతోచని స్థితిలో కొంతైనా కాపాడుకోవాలని మరో రైతు వ్యవసాయ బోరును నెలకు రూ.19 వేలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నా. తర్వాత ఆ బోరులో కూడా నీరు ఇంకిపోయింది. పంటకు పారదు, దిగుబడి రాదు.. సాగునీరు వస్తేనే బయటపడుతాం. లేదంటే ఆర్థికంగా ఇబ్బందులే.. అధికారులు కేఎల్ఐ ద్వారా పెద్దవా గులోకి నీరు వదలాలి.

- గడ్డమీది గోవిందు, రైతు, నిజాలాపూర్, మూసాపేట మండలం

సాగుపై ఆసక్తి తగ్గుతున్నది..

ప్రస్తుత పరిస్థితిలో వ్యవసా యంపై ఆసక్తి తగ్గుతున్నది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులు పంట సాగు చేసే సమయానికి వాన కాలం, యాసంగికి పెట్టుబడి సాయంగా రైతు బంధు ఇవ్వడంతో రైతులు సంతో షంగా వ్యవసాయం చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం పంట చేతికి వచ్చి రైతులు మళ్లీ పంట సాగు చేసినా రైతు భరోసా ఇవ్వడం లేదు. దీంతో పెట్టుబడుల కోసం ఆసా ములు వడ్డ మళ్లీ అప్పులు తెచ్చుకునే ప రిస్థితి నెలకొన్నది. నేను మూడు ఎక రాల్లో వరి వేశా.. ప్రస్తుతం రెండు ఎక రాలు ఎండిపోయే దశకు చేరింది. చివరి ఆయకట్టుకు నీరు అందితేనే పంట చేతికొస్తుంది. లేదంటే పోయినట్టే. సుమారు రూ.50వేల వరకు ఖర్చు చేశా. పం ట ఎండిపోతే అప్పు ఎలా కట్టాలో అర్థం కావడం లేదు.

- నాగిరెడ్డి, రైతు, కొండాపురం, గద్వాల జిల్లా

సమస్యలుంటే తెలియజేయాలి

- మదన్‌పల్లి రైతును కలిసిన విద్యుత్ అధికారులు

సమస్యే ఎఫెక్ట్

మక్తల్, మార్చి 12: యాసంగిలో సాగు చేసిన పం టలకు కరెంటు కోతలకు ఓవైపు, సాగునీటి కొరత ఒకవైపు అనే రైతుల బాధపై బోరు మని టున్నారు శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురి తమైన కథనానికి అధికారులు అప్ర మత్తమయ్యారు. బుధవారం ఉదయం మక్తల్ ఏఈ రామకృష్ణ మండలంలోని మదన్‌పల్లిని సందర్శించి రైతు హుస్సేనోళ్ల చిన్నరాములు పొలం వద్ద కు వెళ్లి పరామర్శించారు. విద్యుత్ సమస్యతో ఏమైనా ఇబ్బందులుంటే ఎప్పటికప్పుడు రైతులు తమ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. విద్యుత్ సమస్యను పరిష్కరిం చేందుకు ఎల్లప్పుడూ విద్యుత్‌శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటామని ఏఈ రైతుకు సూచించారు. విద్యుత్ సమస్యలతో రైతులకు ఇబ్బం దులు లేకుండా చూసుకునేందుకు ఎప్పటికప్పుడు ఉన్నతా ధికారులను సంప్రదించి సమస్యను పూర్తిస్థాయి లో పరిష్కరించేందుకు నిరం తరం కృషిచేస్తామన్నారు. మదన్‌పల్లి గ్రామంలో ఇప్పటివరకు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం కట్టినటువంటి డీడీలను ఏఈ పరి శీలించారు. రైతులకు కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లను సకాలంలో అందిం చేందుకు ఉన్న తాధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్య లేకుండా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.

చిన్నరాములుతో మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

ఎండుతున్న బోర్లు.. చేతికిరాని పంటలు

- కొత్త బోర్లు వేసినా కానరాని నీటిజాడ
- అన్నదాతలకు కన్నీరే శరణ్యం

పంట ఎండిపోవడంతో పశువుల మేతకు వదిలేసిన దృశ్యం

ధన్వాడ, మార్చి 12: రోజురో జుకు వేసవి తాపం పెరు గతుండడం తోపాటు భూగర్భజ లాలు అడుగం టిపోతుం డంతో రైతన్నలకు కన్నీరే మిగులు తుంది. మండలంలోని మందిప ల్లిలో రైతులకు భూగర్భజలాలు లేక పోవడం, కొత్తగా బోర్లు వేసినా నీరు పడక పోవ డంతో చేతికొచ్చిన పంటలు ఎండుముఖం పడుతున్నాయి. మందిప ల్లికి చెందిన రైతు బడుగు కురు మూర్తి తనకున్న రెండున్నర ఎక రాల పొలంలో వరి పంటను సాగు చేశాడు. బోరు ఎండిపోవ డంతో ఎకరం వరిపంట ఎండింది. ఉన్న పంటను కాపా డుకోవ డానికి రూ.లక్షా 45వేలు ఖర్చు చేసి 520 ఫీట్ల లోతు కొత్త బోరు వేసినా.. నీరు పడకపోవ డంతో రైతు కన్నీరు మిగులు తున్నాడు. యాసంగికి ముందు బోరులో పుష్కలంగా నీరు ఉండడంతో పంటను సాగు చేశాడు. తీరా ఎండలకు బోరులో నీరు ఇంకి పోవ డంతో పంట ఎండి మానసిక క్షోభకు గుర య్యారు. ప్రభుత్వం పంటలు ఎండిన రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రూ.రెండు లక్షలు ఖర్చు చేశా..

నాకు రెండున్నర ఎక రాల పొలం ఉంది. వరి పంటను సాగు చేశా. బోరులో నీటి మట్టం తగ్గడంతో ఎకరా పొలం ఎండిపో యింది. ఉన్న పంటను కాపాడుకోవ డానికి ఇటీవల రూ.లక్ష 45వేలు ఖర్చు చేసి 520 ఫీట్ల లోతు కొత్త బోరు వేశా. అయినా నీరు పడలేదు. పెట్టుబడికి రూ.50 వేలుకలు పొని మొత్తం రూ.2ల క్షు పెట్టినా పంటను కాపా డుకోలేక పోయాను. ప్రభుత్వం ఆదుకోవాలి. ఎండిన పంటను చూస్తే కన్నీరు వస్తోంది.

– బడుగు కురుమూర్తి, రైతు, మందిపల్లి, ధన్వాడ మండలం, నారాయణ పేట జిల్లా

అన్నదాతల ఆందోళన

ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

బాలానగర్, మార్చి 12: పంటలకు చాలినంత నీరం డక అన్న దాతలు ఆందో ళన చెందుతున్నారు. బాలానగర్ మండలం కేతిరెడ్డిపల్లికి చెందిన రైతు యాదయ్య ఆరు గాలం శ్రమించి నాటిన వరిపంట నీళ్లు లేక పోవడంతో పొలం బీటలువారింది. వ్యవసా యశాఖ అధికారుల ముందస్తు సూచనలు లేక పోవ డంతో ఆశగా నాటిన వరిపంట చేతికి రాకుండా పోయింది. రైతు యాదయ్య ఎకరా పొలంలో వరిపంట వేశారు. భూగర్భజలాలు అడుగంటిపోవ డంతో పంటలకు చాలినంత నీరందక పోవ డంతో పక్కపొలం రైతును బతిమాలు కొని పంటకు నీరు పెట్టుకు నేడు. పక్కపొలం రైతు తాను పొలంలో వేసిన పంటకు నీరు సరిపోకపోవడంతో యాదయ్య పొలానికి నీరు ఇవ్వడం మానేశాడు. దీంతో వరిపొలంలో నీరు లేక పంట ఎండిపోయినది. కడుపుకింత అన్నం దొరుకుతుం డని ఆశప డిన రైతు యాదయ్య సాగు చేసిన పంట కళ్ల ముందే ఎండిపో తుంటే బావురు మనుకున్నాడు. పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా దక్కే పరిస్థితి లేదని వాపో తున్నాడు. బుధవారం ఎండిపో యిన యాదయ్య పొలాన్ని పరి శీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్, వ్యవ సాయశాఖ అధికారి సుజాత భూగర్భజలాలు అడుగం టిపో యిన కారణంగా వరి పంటను కాకుండా ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలని సూచిస్తున్నారు.

వడ్లు, బియ్యం మాయంపై ఆరా!

- పోయాయా.. పోయేలా చేశారా..? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు

గద్వాల అర్బన్, మార్చి 12 : జిల్లా కేంద్రంలోని ఓ రైస్ మిల్లులో వడ్లు, బియ్యం మాయమవ డమై సర్వత్రా ఆరోప ణు వినిపిస్తున్నాయి. అసలు వడ్లు, బియ్యం మాయం అయ్యాయా.. లేక పోతే వానకాలం సీజన్‌లో కొనుగోలు సెంటర్ల నుంచి వడ్లు రైస్ మిల్లుకు చేరాయా.. లేదా.. అనుమా నాలు కలుగుతున్నట్లు సమా చారం. రెండు రోజుల కిందట జిల్లా కేంద్ర సమీపంలోని ఓ రైస్ మిల్లులో వడ్లు, బియ్యం పోయా యని రైస్ మిల్లు నిర్వాహకుడు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. ఈ క్రమంలో పోలీసులు, పౌర సరఫరాశాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపడుతున్నట్లు సమా చారం. వాన కాలం సీజన్‌లో కొనుగోలు సెంటర్ల నుంచి కొనుగోలు సెంటర్ నిర్వాహకులతో కొంతమంది రైస్‌మిల్లు నిర్వాహకులు కుమ్మక్కైనట్లు ఆరోప ణు వినిపిస్తున్నాయి. కొనుగోలు సెంటర్ల నుంచి ధాన్యం సేకరణ ముగింపు సమయంలో కొన్ని సెంటర్ల నుంచి అక్రమాలు జరిగినట్లు రైస్‌మిల్లర్ల నిర్వాహకులు చర్చిం చకోవడం కొసమెరుపు. రైస్‌మిల్లర్లు కొంతమంది సెంటర్ నిర్వాహకులతో చేతులు కలిపి వడ్లు లేకుం డానే రైతు పాస్‌బుక్‌లను సేకరించి వడ్లు కొనుగోలు చేసినట్లు రశీదులు సృష్టించి వడ్లను మిల్లుకు పంపినట్లు ఆరోపణలు విని పిస్తున్నాయి. అనంతరం కొనుగోలు సెంటర్ల నుంచి ధాన్యం వచ్చినట్లు మిల్లు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి గుట్టుగా ప్రభుత్వం నుంచి ధాన్యం నగదు వచ్చేలా చేసినట్లు సమా చారం. ఈ వ్యవ హారం అంతా రూ. లక్షలు ఉంటుందనే ఆరోప ణు వినిపిస్తున్నాయి. వడ్లు లేకుం డానేవచ్చిన నగదుతో రైస్ మిల్లు నిర్వాహకులు క్వాలిటీ లేని రెండోరకం వడ్లను కర్ణాటక రాష్ట్రంలోని రాయిచూర్, మాన్వి తదితర ప్రాంతాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు గుసగుసలు విని పిస్తున్నాయి. మరి కొందరు వడ్లు కొనకుం డానే వచ్చిన నగదును పెద్ద మొత్తంలో కుప్పేసినట్లు తెలిసింది. నిన్న పోయిన వడ్లు, బియ్యం వ్యవ హారంపై కూడా పోలీసులు, పౌర సర ఫరాల శాఖ అధికారులు తమదైన శైలిలో ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపై గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా.. పీఎస్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేశామని విచారణ జరు గుతోంది. త్వరలో పూర్తి వివరాలు వెల్ల డిస్తామని తెలిపారు.

రంగంలోకి రోబోలు

- మూడింటితో సహాయక చర్యలు
- 19రోజు కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్
- గురుప్రీత్‌సింగ్ మృతదేహం కుటుంబానికి అప్పగింత
- రూ.25లక్షల చెక్కు అందజేత

ఎస్ఎల్‌బీసీలో టన్నెల్‌లోకి పంపిస్తున్న హైడ్రాలిక్ పవర్డ్ రోబో

అచ్చం పేట/లిం గాల, మార్చి 12: దోమల పెట ఎస్ఎల్‌బీసీ సొరం గంలో జరిగిన ప్రమా దంలో చిక్కుకున్న ఏడుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్‌లోకి రోబోలు ఎంట్రీ ఇచ్చారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారి జాడ కోసం నాలుగు షిఫ్టులుగా 12 కేంద్ర, రాష్ట్ర సహాయక సంస్థల బృందాలు 24గంటలపాటు పూర్తిస్థాయిలో సహా యక చర్యలు చేపడుతున్నాయి. మానవ సహా యక బృందాలకు అవ సర మైన సామగ్రి, నీరు, మెడికల్ సపోర్ట్, ఆక్సిజన్ పూర్తి స్థాయిలో అందుబా టులో ఉండేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేప డుతున్నారు. బుధవారం డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర విందకుమార్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీసులో సహా యక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. టన్నెల్‌లో సహాయక చర్యలు వేగవంతం చేసేందుకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను ప్రమాద ప్రదేశానికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

రెస్క్యూ ఆపరేషన్‌లోకి రోబోలు

టన్నెల్‌లో సహా యక చర్యలు వేగవంతం చేసేందుకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను లోకో ట్రైన్ ద్వారా లోపలికి పంపించారు. ఉదయం 110మంది రెస్క్యూ సహా యక సిబ్బంది మొదటిషిఫ్టులో లోపలికి వెళ్లారు. క్యాడవర్ డాగ్స్, జీపీఆర్ ర్యాడర్ గు ర్తిం చు డీ1, డీ2 ప్రదేశాల్లో ర్యాట్ మైనర్స్, సింగరేణి రెస్క్యూ బృందం మృతదేహాల కోసం తవ్వకాలు జరు పుతున్నారు. అయితే టన్నెల్ పైకప్పు నుంచి నీళ్లు జాలువారు తున్నాయి. అన్వీ రోబోటిక్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను ప్రమాద ప్రదేశానికి తీసుకెళ్లారు. రోబో ద్వారా టన్నెల్ లోపల ఉన్న శిథిలాలను తొల గించడం, భూమిని తవ్వడం వం టి సహాయక చర్యలు చేప డుతాయి. టన్నెల్ లోపల టీబీ ఎం ముందుభా గంలో 50మీటర్లు అత్యంత ప్రమాదకరంగా మారింది. అక్కడికి వెళ్లేందుకు రెస్క్యూ బృందాలకు అవకాశం లేకపోవడంతో రోబోలను రంగంలోకి దిం పారు. రోబో అక్కడ శిథిలాలు తొల గించడం, భూమి ని తవ్వడం, మట్టిని తీసి కన్వేయర్ బెల్టుపై వేయడం లాం టి చర్యలు చేపట్టనున్నది. ఈరోజు రాత్రికి మరో రెం డు రోబోలు టన్నెల్‌కు చేరు కోనున్నాయి. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా 40హెచ్‌పీ పంపు సహా యంతో బురదను బయటకు పంప నున్నారు. టన్నెల్ లోపల రోబో అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో విజయ్, అక్షయ్ తమ బృందంతో టన్నెల్ లోపలికి లోకో ట్రైన్ ద్వారా వెళ్లారు. లోపల రోబో పనిచేసే విధానం, బయట నుంచి ఆప రేటర్ చేసేందుకు కమ్యూని కేషన్ వ్యవస్థను అమర్చారు. ఆల్ ఇండియా రోబోటిక్ అసో సియేషన్ చైర్మన్ కిషన్ టన్నెల్ వద్దకు చేరు కొని రోబోలకు సంబంధిం చి సహా యక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

గురుప్రీత్‌సింగ్ మృతదేహం అప్పగింత

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకొని ఈనెల 9న బయట పడిన మృతదేహాన్ని అధికారులు నాగర్‌కర్నూల్ దవా ఖానలో పోస్టుమార్టం అనంతరం సొంత రాష్ట్రమైన పంజా బ్‌కు తరలించారు. బుధవారం ఉదయం 10గంటల ప్రాంతంలో గురుప్రీత్‌సింగ్ స్వగ్రామానికి చేరు కొని కుటుంబ సభ్యులకు మృతదేహం అప్పగించారు. అదేవిధంగా భార్య రజ్వీం డ్‌కౌ ర్‌కు రూ.25 లక్షల చెక్కును అందజేశారు.